ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మాట్లాడుతున్న పల్లయ్య

గద్వాల, నవంబర్ 7 : కళా శాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీకళా శాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమా శేనికి ఆయన హాజర య్యారు.ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తూ వారిని విద్యకు దూరం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు, విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫల మైందని ఆరోపించారు. విద్యా వ్యవస్థపై కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్‌వీ అన్ని కళా శాలల్లో కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ తీరును ఎండగడతామని చెప్పారు. స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలయ్యేవరకు తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మాజ్, మాధవ్, బషీర్, భువన్, తాంజిల్, ప్రశాంత్, మహేశ్ పాల్గొన్నారు.

కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దు

ధరూర్‌లో మాట్లాడుతున్న ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ రవీందర్‌నాయక్

గద్వాలటౌన్, నవంబర్ 7 : కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దని పకడ్బందీగా నిర్వహించాలని పబ్లిక్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ రవీందర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా వైద్యాధికారులు, సిబ్బందితో వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశుసంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంతకుముందు ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో, వైద్యాధికారులు డాక్టర్ రవీందర్‌నాయ క్‌ను ఘనంగా సన్మానించారు.

పీహెచ్‌సీ సందర్శన

ధరూరు, నవంబర్ 7 : మండలంలోని పీహెచ్‌సీని గురువారం పబ్లిక్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ పరి శీంచారు. ముందుగా ఆయన దవాఖానలో ఓపీ సేవలు, ప్రసూతి సేవలు, ప్రసూతి గదిని పరిశీలించి పేషంట్లతో వైద్యం అందుతున్న తీరుపై ఆరా తీశారు. పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్లు సంధ్యా కిరణ్మయి, నవీన్‌కుమార్‌రెడ్డి, రిజ్వాన తన్వీర్, ప్రసూనారాణి, రాజు డీపీహెఎ న్‌వో వరలక్ష్మి, డీడీఎం రామాంజనేయులు, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

సంత స్థలం రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పెబ్బేరు, నవంబర్ 7: పెబ్బేరు ఆదాయ వనరైన సంతను ఎట్టి పరిస్థితుల్లో చేజారనివ్వ బోమని అఖిల పక్ష సంత పరిరక్షణ కమిటీ స్పష్టం చేసింది. గురువారం సమా శేమైన సందర్భంగా పట్టణ వాసులు పలు తీర్మానాలు చేశారు. సంతకు సంబం ధించి 392, 405 సర్వే నెంబర్లలోని మొత్తం 30.19 ఎకరాల స్థలం పలువురి పేర్ల మీద అయిన రిజిస్ట్రే షన్‌ను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెబ్బేరు సంత ఆవశ్యకతను తెలయజేస్తూ మేధావుల మద్దతు కోరాలని, సంతకాలు సేకరించి ముఖ్య మంత్రిని స్వయంగా కలిసి సమస్యను ఆయన దృష్టికి తేవాలని వారు అభిప్రాయపడ్డారు. వనపర్తి కలెక్టర్ కార్యాల యానికి మహా పాదయాత్ర నిర్వహించి అధికారులను కలవాలని, పలు రకాల ఆందోళనలు చేపట్టి సంత స్థలాన్ని తిరిగి ప్రజలకే చెందేటట్లు కృషి చేయాలని సమావేశం తీర్మానించింది.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల పోటీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది : 22-11-2024 సాయంత్రం 04.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.

ఈ క్రింద సూచించిన వివరములు తేది: 07-11-2024 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేది: 08-11-2024 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.

బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు

క్ర.సం.	రుణగ్రస్తుల పేరు	ఖాతా సం.	మొత్తం బరువు (గ్రా.లలో)
త్రిరంగాపురం బ్రాంచ్, వనపర్తి జిల్లా			
1	బతుల రామకృష్ణ లోనే	095016540002398	32.00
2	చంద్రయ్య	095016540003048	38.00
3	డి. కుర్మయ్య	095030100138489	21.85
4	గొలపల బున్నమ్మ	095016540000183	54.00
5	పులెపగల సెన్న	095016540005018	25.00
దిట్యాల బ్రాంచ్, వనపర్తి జిల్లా			
1	ముంత మహేష్	267216540002023	72.10
ఖిల్లా ఘణ్‌పూర్ బ్రాంచ్, వనపర్తి జిల్లా			
1	గొల్ల సుమతి	016916630000472	27.00
అమర్‌చింత బ్రాంచ్, వనపర్తి జిల్లా			
1	ఎ. కుర్వ చిన్న బాలప్ప	071230100217324	35.60
గద్వాల బ్రాంచ్, గద్వాల జిల్లా			
1	ఎస్. కె. జలీల్	01561654004696	16.50

షరతులు : 1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటనపూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారులు ఇదే దినం నోటీసుగా భావించి. బకాయి చెల్లించగలరు. తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంనందు పాల్గొనదలచినవారు PAN కార్డుతో EMD క్రింద రూ.10,000/- తేది: 22-11-2024 ఉ॥ 10:00 గం.ల నుండి 04:00 గం॥ లోపు పైన తెల్పిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) పాత్ర పాటదారులు మొత్తం పాట కొమ్మును అదే రోజు చెల్లించి పస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధికతిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.

తేది : 08-11-2024 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★నిరుద్యోగ యువతి, యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం (పార్ట్ టైం/ఫుల్ టైం) కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్ర॥సెల్: 6281742143
NTK-335017

WANTED HELPERS
★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసినిదిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సమన్వయంతో సర్వే పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 7 : అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సమగ్ర కుటుంబ సర్వే పూర్తిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని 31వ వార్డు కేడీఆర్ నగర్‌లో గురువారం కలెక్టర్ పర్యటించారు. ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రమైన వివరాలతో ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను చేయాలని సూచించారు. ప్రజలు కూడా సర్వే కోసం వచ్చే సిబ్బందికి సహకరించాలని చెప్పారు.

షాపింగ్ మాల్స్‌కు పార్కింగ్ తప్పనిసరి..

జిల్లాకేంద్రంలోని షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదిశగా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసు కోహాలన్నారు. అదేవి ధంగా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్‌లు కూడా తనిఖీ చేయాలని లేక పోతే నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, ఎన్యుమరేటర్లు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ స్టిక్కర్ అతికించాలి

సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా నేటి సాయంత్రంలోగా ప్రతి ఇంటికీ స్టిక్కర్ అతికించడం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై గురువారం కలెక్టరేట్‌లో ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. సర్వే ఫారాలు వచ్చాయని వాటిని ఒకటికి రెండు సార్లు చదివి అవగాహన చేసుకొని సర్వే చేపట్టాలని సూచించారు. సర్వే సమాచారాన్ని శుక్రవారం సాయంత్రం టాంటాం చేయించాలని ఆదేశించారు. అదేవి ధంగా 9వతేదీ సాయంత్రం నుంచి సర్వే రిపోర్టులు ఆన్‌లైన్ చేయాల్సి ఉన్నందున అవసర మైన కంప్యూటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేసుకోవాల్సిందిగా సూచించారు. వీసీలో అదనపు కలెక్టర్ సం చిత్ గంగ్వార్, ప్రత్యేక అధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవో లు , మున్సిపల్ కమిషనర్లు, ఎంపీవోలు పాల్గొన్నారు.

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

ఆత్మకూరు, నవంబర్ 7: సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ చాంద్‌పాషా అన్నారు. మూలమల్లలో నిర్వహిస్తున్న సర్వే స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరి శీంచి సూచనలు చేశారు. అలాగే మున్సిపాలిటీలో కమిషనర్ శశిధర్ నేతృత్వంలో విస్తృతంగా ఇండ్ల స్టిక్కరింగ్ కార్యక్రమం కొనసాగు తున్నది. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

గోపాల్‌పేట, నవంబర్ 7 : సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం కళాకారులు ఆటా, పాటల ద్వారా అవగా హన కలి గించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజు, కళాకారులు గుడిసె శివలింగం, సువర్ణ, రాధ, శ్రీనివాసులు, డప్పు నర్సింహ, కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని కేడీఆర్ నగర్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రతి ఇంటికీ సర్వే స్టిక్కర్లు అతికించాలి

అమరచింత, నవంబర్ 7 : సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికీ సర్వే స్టిక్కర్లను అతికించాలని తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. సర్వే వివరాల కోసం గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధ్యా యులు, అంగ న్‌వాడీ టీచర్లు, మెప్మా ఆర్పీలు ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కర్ల వేశారు. కార్యక్రమాలను తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు గోపాల్, వెంకటయ్య, నాయక్, శ్రీనివాసులు ఉన్నారు.

స్టిక్కరింగ్ పూర్తి చేయాలి

ఖిల్లాఘణపురం, నవంబర్ 7: నేటి సాయంత్రంలోగా సర్వే స్టిక్కరింగ్ పూర్తిచే యాలని తాసీల్దార్ సుగుణ అన్నారు. మండలంలోని తిరుమలాయలపల్లిలో అధికారులు, ఎన్యుమరేటర్లు చేపడు తున్న ఇంటింటి స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని గురువారం ఆమె పరి శీంచారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు

కులగణన వివరాలు తప్పల్లేకుండా పొందుపర్చాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

వడ్డేపల్లి, నవంబర్ 7 : సమగ్ర కుటుంబ సర్వేలో కులగణన వివరాలు తప్పుల్లేకుండా పొందుపర్చాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు ఎన్యుమరేటర్లకు సూచించారు. గురువారం మండలంలోని పైపాడు, కొంకల, జూలేకల్ గ్రామాల్లో ఆయన కులగణన ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరి శీంచి మహిళా సం ఘాలు రుణాల ద్వారా ఏర్పాటు చేసుకున్న చెప్పులు, టైలరింగ్ షాపు, లేడీస్ కార్నర్ తదితర వాటిని ఆయన ప్రారంభించారు. ఆయన వెంట నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తాసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో రామకృష్ణ, కమిషనర్ రాజయ్య, ఇన్‌చార్జి డీపీఎం ఎల్లప్ప తదితరులు ఉన్నారు.

మానవపాడు మండలంలో..

మానవపాడు, నవంబర్ 7 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే గురువారం కొన సాగింది. మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన సర్వేను మండల ప్రత్యేకాధికారి సక్రియానాయక్, ఎంపీడీవో భాస్కర్ పరిశీలించారు. మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీల్లో 62 మంది ఎన్యుమరేటర్లను సర్వే చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

సర్వే పారదర్శకంగా చేపట్టాలి

అయిజ, నవంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవోలు ఎన్యుమరేటర్లను ఆదేశించారు. గురువారం అయిజ, అలంపూర్, ఉండవెల్లి మండలాల్లోని గ్రామాలు, మున్సిపాలిటీల్లో చేపట్టిన ఇంటింటి సర్వేను ఎంపీడీవోలు క్షేత్రస్థా యిలో పరి శీంచి, పలు సూచనలు చేశారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 8 వరకు ఇంటింటికీ ఇంటి నెంబర్లను వేయడం తోపాటు ప్రజలకు సర్వే పై అవగాహన కల్పించాలన్నారు. 9 నుంచి సర్వే మొదలు పెట్టనున్నట్లు ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, నవంబర్ 7 : సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రెండో రోజు అధికారులు ఇంటింటికీ తిరుగుతూ ఇండ్లకు స్టిక్కర్లు అంటించారు. గురువారం మండలంలోని ఎల్కూర్, మల్లెదొడ్డి, విఠలాపురం, పాల్వాయి తదితర గ్రామాల్లో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి సర్వేను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మానవపాడులో సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి సక్రియా నాయక్

సర్వే తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

అయిజ మండలంలో..

అయిజ రూరల్, నవంబర్ 7 : మండలంలోని పలు గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే కొన సాగు తున్నది. గురువారం మండలంలోని తూంకుంట, బింగిదొడ్డి గ్రామాల్లో జరుగు తున్న సర్వేను ఎంపీడీవో చిన్న వెంకటయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు పొందుపర్చాలని సూచించారు. ప్రజలు కూడా సర్వేకు వచ్చే ఎన్యుమరేట్లకు సహకరించి పూర్తి వివరాలు తెలియజేయాలని కోరారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, నవంబర్ 7 : సమగ్ర కుటంబ సర్వేలో భాగంగా మండలంలోని ఓబులోనిపల్లిలో బీసీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి వసం తకుమార్ ఇంటింటికి వెళ్లి సర్వే స్టిక్కర్లను అతికించారు.

బీసీ కుల గణనలో తప్పులను సవరించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 7: విశ్వ బ్రాహ్మణులంతా ఒకే కులం అని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన ఫారంలో ఉన్న తప్పులను సవరించాలని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు గోపినాథ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వ బ్రాహ్మణులు లేదా విశకర్మ అని పిలువబడే కులం లో వృత్తులు పలు రకాలుగా ఉన్నప్పటికీ కుల మంతా ఒకటే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ కుల గణనలో సీరియల్ నెంబర్ 75 నుంచి 79 వరకు ఉన్నటువంటి క్రమ సంఖ్యల్లో కమ్మర, వడ్రంగము, కంచరి, శిల్పి, స్వర్ణ శిల్పులు వేర్వేరుగా కులాలుగా చూపించడం తప్పని, వీరి క్రమ సంఖ్య అందరికి కలిపి ఒకటే చూయించి వారు చేసే వృత్తులను గుర్తించాలన్నారు. విశ్వబ్రాహ్మణులను విడదీసి వృత్తులను కులాలుగా చూపించడం సరి యైనది కాదని ఇలాంటి చర్యల వలన భవి ష్యత్ తరాల్లో కమ్యూనిటీకి సమస్యలు వస్తాయన్నారు. అందుకని బీసీ కుల గణనలో తప్పులను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

వడ్డేపల్లి, నవంబర్ 7 : మండలకేంద్రంలో బాలికల కోసం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరా వుకు కోరారు. గురువారం కులగ ణనను పరి శీంచడానికి వచ్చిన ఆయన్ను కిశోర బాలికల సంఘాల ప్రతినిధి శ్రీదేవి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి త్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎఎస్ఎస్ సభ్యులు ఎల్లేశ్వరి, నందిని, శ్రీదేవి, రాజేశ్వరి డి ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

అయిజ, నవంబర్ 7 : రాజేశ్వరి కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు బాలిక మృతికి కార ణమైన బండ్ల రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయాలని, పోలీస్ స్టేషన్‌లో భయాం దోళనకు గురి చేసిన మల్దకల్ ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహిం చున్న ధర్నాకు ప్రజలు పెద్దఎ త్తున తరలి విజయవంతం చేయాలని బహుజన రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి వినో కుమార్ కోరారు. గురువారం అయిజ పట్టణంలోని కొత్త బస్టాండ్ కూడలిలో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, కిష్టన్న, నర్సింహులు, ఏలియా, బాబు, భీమన్న, దివాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి

ధరూరు, నవంబర్ 7 : రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పీఈటీ శ్రీనివాసులు తెలిపారు. అండర్-17 విభాగంలో ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాకేంద్రంలో జరిగిన పోటీల్లో గద్వాల జిల్లా జట్టు తరపున పదో తరగతి విద్యార్థి చింటూ పాల్గొని ప్రతిభ కనబర్చి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 10నుంచి 12వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా మేడ్చల్‌లో కేఎల్ఆర్ గ్రౌండ్స్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ ఎంపికైన విద్యార్థిని గురువారం సన్మానించి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

అయిజ, నవంబర్ 7 : ఉండవెల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎ స్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి రవితేజ ఎస్జీఎఫ్ అథ్లెటిక్స్ జోనల్ స్థాయి క్రీడల్లో షాట్‌పుట్‌లో 3వ స్థానం సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు హెచ్ఎం హేమలత తెలిపారు. అలాగే అండర్ -14 పరుగు పందెంలో మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థినులు సమీరా 400 మీటర్లు, షాదీయా 200 మీటర్లు, సానియా 100 మీటర్ల దూరం పరుగెత్తి మొదటి, మూడో స్థానాల్లో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. అండర్-17 విభాగంలో ఫాకియా 200 మీటర్లు, అనూష 400 మీటర్లు, ఫాకియా 100 మీటర్లు, దుల్హాన్ బీ 200 మీటర్లు, సమీరా 800 మీటర్ల పరుగు పందెం పోటీల్లో గెలు పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిజబెత్ సుహాసిని పేర్కొన్నారు.

పెబ్బేరు మండలం నుంచి..

పెబ్బేరు, నవంబర్ 7: పెబ్బేరులోని తెలంగాణ మాడల్ స్కూలు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరుగబోమే కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్స్‌పాల్ నరేశ్‌కుమార్ గురువారం తెలిపారు. ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 విభాగంలో శ్రీకాంత్, పరశురాముడు ఎంపిక కావడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

క్యాన్సర్‌ను నివారించొచ్చు

గద్వాలటౌన్ , నవంబర్ 7 : క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చునని ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యకిరణ్మయి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో గురువారం జాతీయ క్యాన్సర్ అవగా హన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ సోకినప్పుడు అధైర్యపడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్యాం సుందర్, కళాశాల కో ఆర్డినేటర్ రాధిక, అధ్యాపకులు సురేందర్‌రెడ్డి, హరినాథ్, ఎల్లస్వామి, నందిని పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు

గద్వాల అర్బన్, నవంబర్ 7 : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన ఘటన గురువారం జిల్లా కేంద్రంలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో చోటు చేసుకున్నది .మహిళ మృతిపై తండ్రి అనుమానం వ్యక్తం చేస్తూ గద్వాల రూరల్ పోలీసులను ఆశ్ర యిచాడు. గద్వాల సీఐ కథనం మేరకు.. గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామానికి చెందిన రామకృష్ణ తన భార్య శేషమ్మ, పిల్లలతో కలిసి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా గద్వాలకు వస్తున్న క్రమంలో కుక్క అడ్డురావడంతో బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గుర యారు. ఈ ఘటనలో మహి ళ తీవ్ర గాయాలు కావడంతో భర్తతో పాటు మరి కొందరు గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శేషమ్మ మృతి చెందినట్లు సమాచారం. శేషమ్మ రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు వారి తల్లిదండ్రులకు సమాచారం అందడంతో దవా ఖానకు చేరుకున్న వారు కన్నీరు మున్నీ యారు. ఈ క్రమంలో మృతురాలు తండ్రి సుంకన్న తన కూతురు శేషమ్మ మృతిపై అనుమానం వ్యక్తం చేశాడు. రోడ్డు ప్రమాదం జరిగితే అల్లుడికి పిల్లలకు ఎలాంటి గాయాలు కాలేదు. నా కూతురు ఒక్కతే చని పోకడం ఎలా అన్ని ప్రశ్నించాడు. ఈ క్రమంలో గద్వాల రూరల్ పోలీసులను ఆశ్రయించి తమ బిడ్డను అల్లుడే హత్య చేసి రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. కొంతకాలంగా నాకూ తతుతో అల్లుడు చాలాసార్లు ఘర్షణ పడినట్లు తెలిపారు. పెద్దల సమ క్షులో పంచాయితీ పెట్టి కూడా భార్యాభర్తలకు నచ్చచెప్పినట్లు గుర్తు చేశాడు. ఈ క్రమంలో మరోమారు తనకు ఫోన్ చేసి నీ కూతురిని చంపేస్తా అంటూ ఫోన్ చేసి బెదిరిం ప్రుకు పాల్పడేవాడని ఆరోపించారు. సుంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కేసులో పోస్టుమార్టం రిపోర్ట్ అధారంగా ప్రాథమిక విచారణ చేపట్టి అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అమరచింతకు బస్సులను నడపాలి

అమరచింత, నవంబర్ 7: జిల్లా కేంద్రం నుంచి అమరచింత మండల కేంద్రానికి నేరుగా ఆర్టీసీ బస్సులను నడపాలని గురువారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, మండల కార్యదర్శి గోపి, నాయకులు ఆజయ్, వెంకటేశ్ వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్‌కు వినత